Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




సంపుటి : 1 | సంచిక : 173 | హైదరాబాద్ | సోమవారం | 04.03.2024 | పేజీలు : 7 | రూ 4/-

# గులాబీకి మరో షాక్!

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ ఎంఎల్ఏ తెల్లం

తెలంగాణవీణ,హైదరాబాద్



సీఎం రేవంత్ రెడ్డితో బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు భేటీ అయ్యారు. హైదరాబాద్ లోని సీఎం రేవంత్ నివాసంలో--- కుటుంబ సమేతంగా కలిశారు. ఈ భేటీతో ఆయన పార్టీ మారుతారనే చర్చ జోరందుకుంది. అయితే ఇది మర్యాదపూర్వక భేటీనే అని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అంటున్నారు. తెల్లం కాంగ్రెస్ లోకి వెళ్తారనే చర్చ చాలా రోజులుగా వినిపిస్తోంది. ఫలితాలు వచ్చిన కొద్దిరోజులకే పాత ఫొటోలు కూడా వైరల్ అయ్యాయి. అయితే వీటిని ఆయన ఖండించారు. అయితే తాజాగా కుటుంబసమేతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. అయితే ఇందులో మంత్రి పొంగులేటి ఉండటంతో--- పార్టీ మార్పుపై ఊహాగానాలు మరోసారి మొదలయ్యాయి. అయితే వీటిని కూడా వెంకట్రావు కొట్టిపారేస్తున్నట్లు తెలిసింది. కేవలం నియోజకవర్గ సమస్యలపై కలిశానని చెప్పినట్లు సమాచారం. కొద్దిరోజుల కిందటే ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. వారే కాకుండా గ్రేటర్ హైదరాబాద్ కు చెందిన ఎమ్మెల్యేతో పాటు మేయర్ కూడా సీఎంను కలిశారు. ఈ టైమ్ లో కూడా పార్టీ మార్పు వార్తలు గట్టిగా వినిపించాయి. అయితే ఈ వార్తలను సదరు ఎమ్మెల్యేలు తీవ్రంగా ఖండించారు. కేవలం తమ తమ నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆపరేషన్ ఆకర్ష్ కు పదునుపెట్టే ఆలోచనలో కాంగ్రెస్ ఉంది. రాష్ట్రం నుంచి మెజార్టీ సీట్లను గెలుచుకోవాలని గట్టిగా భావిస్తోంది. పలువురు ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకుని ప్రతిపక్ష బీఆర్ఎస్ కు షాక్ ఇవ్వాలని చూస్తోంది. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎంపీలు--- బీజేపీలో చేరుతున్నారు. ఈ క్రమంలో--- ఎమ్మెల్యేలు కూడా ఇదే దారిలో నడుస్తారా అన్న చర్చ వినిపిస్తోంది.

# రంగంలోకి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ !

## ఐదుగురు సభ్యులతో కమిటీ నియామకం

## నాలుగు నెలలలోపు నివేదిక అందజేయాలని ఆదేశం

తెలంగాణవీణ,హైదరాబాద్



కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్లు నిర్మాణాన్ని పరిశీలించేందుకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల కమిటీని నియమించింది. కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ జె.చంద్రశేఖర్ అయ్యర్ సారధ్యంలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించింది. ఇందులో యు.సి. విద్యార్థి, ఆర్.పాటిల్, శివకుమార్ శర్మ, రాహుల్ కుమార్ సింగ్ సభ్యులుగా నియమించింది. ఎన్డీఎస్ఏ డైరెక్టర్ అమితాబ్ మీనా ఈ కమిటీకి మెంబర్ సెక్రెటరీగా వ్యవహరిస్తారు. మేడిగడ్డ బ్యారేజీలోని పియర్లు కుంగిపోవటంతో అప్రమత్తమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై సమగ్రంగా విచారణ జరపాలని ఫిబ్రవరి 13న నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి లేఖ రాసింది. మూడు బ్యారేజీల డిజైన్లతో పాటు నిర్మాణాలను నిపుణుల అధ్వర్యంలో అన్ని కోణాల్లో పరిశీలించాలని ఎన్డీఎస్ఏ విజ్ఞప్తి చేసింది. స్పందించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మూడు బ్యారేజీలపై కమిటీని నియమిస్తూ మార్చి 2వ తేదీ శనివారం రోజున ఉత్తర్వులు జారీ చేసింది.బ్యారేజీలను పరిశీలించి, కుంగుబాటుకు, పగుళ్లకు కారణాలను విశ్లేషించాలని, ఇప్పుడున్న పరిస్థితుల్లో చేపట్టాల్సిన ప్రత్యామ్నాయాలను సిఫారసు చేయాలని ఈ కమిటీకి సూచించింది. నాలుగు నెలల్లోపు తమ రిపోర్టును అందజేయాలని కమిటీకి నిర్ణీత గడువును విధించింది.

# నేడు, రేపు రాష్ట్రంలో మోడీ పర్యటన

2

## రూ. 6,697 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



# రంగం లోకి దిగిన గులాబీ దళపతి కేసీఆర్..



* త్వరలో లోక్ సభ ఎన్నికలు
* కరీంనగర్, పెద్దపల్లి ఎంపీ స్థానాలపై సమీక్ష
* కరీంనగర్ నుంచి వినోద్ కుమార్... పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్ కు చాన్స్!
* నియోజకవర్గాల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు సేకరించిన కేసీఆర్
* ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం

2

# సామాజిక మాధ్యమం ఎక్స్ లో మాట ఇచ్చిన మేరకు పిల్లల స్కూల్ వార్షికోత్సవానికి హాజరైన కేటీఆర్



తెలంగాణవీణ,హైదరాబాద్

మూడు రోజుల కింద రాజేంద్రనగర్ లోని మిలీనియం స్కూల్ విద్యార్థులు కొంతమంది ఒక చిన్న వీడియో తయారుచేసి తమ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని కేటీఆర్ కి సామాజిక మాధ్యమం ఎక్స్ లో విజ్ఞప్తి చేశారు. ఆ పోస్ట్ కి స్పందించిన కేటీఆర్ ఇప్పటికే తన షెడ్యూల్లో ఇతర కార్యక్రమాలు ఉన్నా, మీకోసం కొంత సమయం తీసుకుని వస్తాను, మీ ఆహ్వానం అంత బాగా నచ్చింది అంటూ స్పందించారు. ఇప్పటిదాకా తనకు అనేక కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వానాలి అందాయని, కానీ ఇంత అద్భుతంగా ( క్యూట్ గా ) ఆహ్వానం అందడం ఇదే అంటూ కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రాజేంద్రనగర్ వెళ్లి మిలీనియం స్కూల్ విద్యార్థులతో గడిపారు. స్కూల్ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్, తనకు ప్రత్యేకంగా ఆహ్వానం పంపిన చిన్న పిల్లలతో కాసేపు ముచ్చటించారు. ఆ తర్వాత స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమంలో మాట్లాడి వెనుతిరిగారు. కేటీఆర్ తమ విద్యార్థులకు కోరికను మన్నించి ఈ కార్యక్రమానికి హాజరు కావడం పట్ల స్కూలు యాజమాన్యంతో పాటు, ఈ కార్యక్రమానికి హాజరైన వందలాదిమంది విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. కేటీఆర్ తో సెల్ఫీలు తీసుకొని తమ సంతోషాన్ని పంచుకున్నారు.

# ఆర్టీసీ బస్సులో ఆకస్మిక ప్రయాణం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

2

హైదరాబాద్ నుండి మహబూబ్ నగర్ వెళ్తుండగా ఆర్టీసీ బస్సులో ఆకస్మిక ప్రయాణం చేసిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ

తెలంగాణవీణ,సంగారెడ్డి



రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ సంగారెడ్డి జిల్లాలోని జోగిపేట ఏరియా ఆసుపత్రిలో జ్యోతి ప్రజ్వలన చేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ద్వారా ప్రతి ఇంట్లో ఉన్న చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. బస్టాండ్ లో, రైల్వే స్టేషన్లో పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి పోలియో చుక్కలను వేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో సంగారెడ్డి జిల్లా వైద్యశాఖ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొని పల్స్ పోలియో చుక్కలను చిన్నపిల్లలకు వేశారు. అనంతరం, ఎంఆర్ఎఫ్ సంస్థ తన సి ఎస్ ఆర్ ఫండ్స్ నుండి అందించిన 3 అంబులెన్స్ లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ JD సుధీర, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా వైద్యాధికారి గాయత్రి, డి ఐ ఓ శశాంక్, డి సి హెచ్ సంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య,ఏరియా ఆసుపత్రి సూపరెంట్ డాక్టర్ రమేష్, ఎంఆర్ఎఫ్ ప్రతి నిధులు బివియన్ పాటిల్, షిబు శ్యామ్, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


# హుజూరాబాద్ ప్రజాహిత యాత్రలో బండి సంజయ్ ఫైర్...

* కాంగ్రెస్ దోఖాబాజీ పార్టీ
* కండిషన్ల పేరుతో 6 గ్యారంటీల్లో కోత పెడుతున్నారు
* వెయ్యి మందిని పెండ్లికి పిలిచి 10 మందికి అన్నం పెడతానంటే ఎలా ?
* ఎన్నికల హామీలన్నీ అమలు కావాలంటే రూ.5 లక్షల కోట్లు కావాలి
* ఎక్కడి నుండి నిధులు తీసుకొస్తారో సమాధానం చెప్పాలి ?
* మోదీలేని భారత్ ను ఊహించుకోలేం
* ప్రధాని ఎవరో కాంగ్రెస్ చెప్పలేని దుస్థితి
* పోరాటాలు మావి... అధికారం కాంగ్రెస్ దక్కించుకుంది
* రెండోసారి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన మోదీకి థ్యాంక్స్
* కరీంనగర్ ప్రజలకు రుణపడి ఉంటా

2





ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా అటవీ, పర్యావరణం, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సందేశం



# మాదన్న పేటలో కిడ్నాప్ కు గురైన పాప సేఫ్

తెలంగాణవీణ,హైదరాబాద్

పాతబస్తీ మాదన్నపేట్ లో కిడ్నాప్ కి గురైన 9 నెలల పాప సేఫ్ చేశారు. ఈ కేసులో భాగంగా జహీరాబాద్ లో కిడ్నాపర్ షెహనాజ్ ఖాన్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని.. పాపను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. చంచల్ గూడలోని నర్సింగ్ హోమ్ హాస్పిటల్ లో 9 నెల పాపను పనిమనిషి కిడ్నాప్ చేసింది. ఇంట్లోని పనులన్నీ ముగించుకొని పాపను కిడ్నాప్ చేసి.. ఆ మహిళ చతీస్ గఢ్ కి పరారీ అయింది. దీంతో పాప తల్లిదండ్రులు మాదన్న పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళ తన పని చేసే దగర ఆమె ఇచ్చిన ఐడి ప్రూఫ్ ప్రకారం.. పోలీసులు కిడ్నాప్ చేసిన మహిళ చతీస్ గఢ్ కు చెందిన ఆమెగా గుర్తించారు. కాగా సీసీటీవీ ఆధారంగా మదన్నపేట్ పోలీసులు దర్యాప్తు చేశారు. చంచల్ గూడ నుంచి ఎంజీబీఎస్ వైపు వెళ్తున్న దృశ్యాలు సీసీటీవీలో రికార్డు అవగా.. ఎంజీబీఎస్ స్టేషన్ లో జహీరాబాద్ బస్ లో వెళ్లినట్టు పోలీసులు గుర్తించారు.




# దేశంలో అంగవైకల్యాన్ని ఒక్క పోలియో చుక్కతో తరిమేయ్యాలి – రాష్ట్ర ఎస్సీ కన్వీనర్ అర్షం అశోక్



తెలంగాణవీణ,వరంగల్

పల్స్ పోలియో 03 మార్చి నిండు జీవితానికి రెండు చుక్కలు ఇది బిడ్డ అంగ వైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం ఇప్పుడే పుట్టిన బిడ్డ మొదలు నుండి 5 సం.లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించండి పోలియో చుక్కలు వేయిద్దాం పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం అని హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం కందిబండ (నీరుకుళ్ళ) గ్రామంలో ఆదివారం టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ కందిబండ అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్రమంతటా ఎక్కడ చూసినా ఒకే డిజైన్తో అంగన్వాడీ కేంద్రాల బ్రాండింగ్ ఉండాలని సీఎం పలు సూచనలు చేశారు చూడగానే ఆకర్షించేలా అంగన్వాడీ కేంద్రాల భవనాలన్నింటికీ ప్రత్యేకంగా డిజైన్ చేయాలని చెప్పారు మాతా శిశు సంక్షేమం ఉట్టిపడే చిత్రాలు ఆకర్షించే రంగులతో ఈ కేంద్రాలను అందంగా తీర్చిదిద్దాలని చెప్పారు అవసరమైతే ఆరేండ్ల లోపు చిన్నారులకు ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ ను అంగన్వాడీ కేంద్రాల్లోనే అందించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎం సూచించారు రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీ అమలు జరుగుతుందని తెలిపారు రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాని పీఠంపై నిలబెట్టాలని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు అనసూయ అర్షం సుమలత ఎఎన్ఎం మమత ఆశావర్కర్లు అరుణ రమా అంగన్వాడీ సెంటర్ సిబ్బంది చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



తెలంగాణవీణ,కూకట్ పల్లి

రాష్ట్రావ్యాప్తంగా 2024 పల్స్ పోలియో మార్చ్ 3నుండి 5వరకు కొనసాగనుంది, ఇందులో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్, పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ హాజరై, చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గం లోని 5సంవత్సరాలలోపు చిన్నారులందరికి అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం తీసుకోవాలని,తల్లితండ్రులుశ్రద్ధతీసుకోని పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు, ఈ కార్యక్రమం ఈనెల 5వరకు కొనసాగుతుందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ మధురి రాము, మహిళా అధ్యక్షురాలు జ్యోతి , రాజేశ్వరి, దీపక్, వినయ్, రాజ్ పటేల్, కుక్కల కుమార్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి లోకాన్ని మోసం చేస్తుంది - జీవన్ ABVP

తెలంగాణవీణ,హైదరాబాద్



రాష్ట్రంలో దశాబ్ద తెరాస నిరంకుశ పాలన అంతమై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనతో పాటు తామిచ్చిన 6 గ్యారంటీలు అమలు చేస్తామంటూనే నిత్యం ఫ్రీ బస్సు, గ్యాస్, అంటూ ఊదరగొడుతూ "విద్యా వికాసం" పేరుతో విద్యార్థి లోకానికి ఇచ్చిన 5 వ గ్యారంటీ ప్రతీ విద్యార్థికి ₹ 5 లక్షల విలువైన విద్యా భరోసా కార్డ్ అందిస్తామనే ప్రకటన మాత్రం కనీస ఆదరణ కరువైంది. కుటిల రాజకీయాల్లో అరితేరిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఐదవ గ్యారంటీ విషయ ప్రస్తావన తేకుండా ప్రజలను, విద్యార్థి లోకాన్ని మోసం చేయాలనే దృక్పథం సరికాదని వెంటనే విద్యార్థి లోకానిక్ తాము ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని ABVP జీవన్ డిమాండ్ చేశారు.

# శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయ ప్రతిష్టపాక మహోత్సవం



తెలంగాణవీణ,హైదరాబాద్

కుత్బుల్లాపూర్ నిజవర్గంలోని సూరారం సాయిబాబా నగర్ లో శ్రీ నల్ల పోచమ్మ తల్లీ ఆలయ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం జరిగింది, అమ్మవారికి తెల్లవారుజాము నుంచి పూజలు అభిషేకాలు, పట్నాలు పూర్ణాహుతి తో భక్తులు తెల్లవారుజామున నుండి అమ్మ వారి ని ధర్శిచి అధిక సంఖ్యలో అమ్మవారి కి బోనాలు సమర్పించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే వివేకానంద, 130వ డివిజన్ హేమలత సురేష్ రెడి, బిజెపి మేడ్చల్ జిల్లా అర్బన్ అధ్యక్షుడు భరత్ సింహారెడ్డి , ఆలయ కమిటీ మెంబర్లు అలనేటి వెంకటరెడ్డి, రాములు గజానంద్, రాజు రెడి, కుశాల్ రావు ఇంద్రారెడ్డి మహేష్ పటేల్స మరి అయితే ఇతర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డిల్లీ రైతాంగ పోరాటం మోడీ పాలనకు చరమగీతం - సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్



తెలంగాణ వీణ,భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో

గత నెల 13 వ తేదీ నుండి డిల్లీ సరిహద్దుల్లో హర్యానా పంజాబ్ రైతాంగం చేస్తున్న పోరాటం కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వ పాలనకి చరమ గీతం తప్పదని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అడ్రస్ లేకుండా పోతుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ అన్నారు. ఆదివారం సిపిఎం కార్యాలయంలో జరిగిన కొత్తగూడెం జిల్లా కేంద్ర స్టడీ సర్కిల్ కి ఆయన హాజరై మాట్లాడారు. హర్యానా పంజాబ్ రైతాంగ పోరాటాన్ని వివరిస్తూ 2022లో 379 రోజుల పాటు డిల్లీ సరిహద్దుల్లో సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వంలో జరిగిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని స్వామి నాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం వీరోచిత పోరాటాన్ని సాగించారని స్వాతంత్ర్య పోరాటం తర్వాత దేశంలో సుదీర్ఘ కాలంగా జరిగిన పోరాటం రైతాంగ పోరాటమే అని వెంకట్ అన్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రధాన మంత్రి మోడీ నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నామని రైతాంగాన్ని క్షమించమని రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని పార్లమెంట్ సాక్షిగా ప్రకటన చేసిన అనంతరం మాత్రమే రైతాంగం పోరాటాన్ని విరమించారని అన్నారు. పైగా పోరాటంలో ఉన్న రైతంగంపై కాల్పులు జరిపి ఒక యువ రైతుని కాల్చి చంపారని అన్నారు. డిల్లీ సరిహద్దుల్లో దేశ సరిహద్దుల్లో సైనికులను పెట్టినట్లు పోలీస్ యంత్రాంగాన్ని పెట్టి రైతులపై తీవ్ర నిర్బంధాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. నిర్బంధాన్ని సైతం ఎదుర్కొని తీవ్ర ప్రతిఘటన రైతాంగం చేస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతాంగ వినాశకర విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న కార్మికవర్గం రైతాంగం కలిసి జరిపిన సమ్మె సైతం డిల్లీ రైతాంగ పోరాటాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళిందని అన్నారు. రైతాంగానికి కార్మిక వర్గం తోడు కావడంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం పతనం కాక తప్పదన్నారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ల పరం చేయడానికి మోడీ తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళి వాటి దుష్ఫలితాలను వివరించాలని పిలుపునిచ్చారు. స్టడీ సర్కిల్ ఇన్చార్జి ఎజె.రమేష్ అధ్యక్షతన జరిగిన స్టడీ సర్కిల్ లో పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్, భూక్యా రమేష్, నాయకులు డి.వీరన్న, యస్.లక్ష్మి, ఊపేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారమం కల్చరల్ ప్రోగ్రామ్స్,



తెలంగాణవీణ,హైదరాబాద్

ఉప్పల్ మినీ శిల్పారామం ఆదివారం సంగీత సిస్టర్స్ సంగీత కళా రాజ్య లక్ష్మి శిష్య బృందం సంగీత కచేరి ఎంతగానో అలరించింది. శివ తాండవ స్తోత్రం, శివ పంచాక్షరీ, శివ సంకీర్తనలను ఇషితా, కార్తీక, శ్రేష్ఠ, హరిణి, చిత్ర, హారతి, భవ్య, కీర్తి, నిహిత మొదలైన వారు పాల్గొన్నారు. శ్రీ రామానుజ చర్య గారు మృదంగం పై, నారాయణ మూర్తి వేణువు పై, కుమార స్వామి తబలా పై సహకరించారు.

# బోడుప్పల్ ఎన్ఐఎన్ కాలనీలో పల్స్ పోలియో కార్యక్రమంలో సింగిరెడ్డి పద్మా రెడ్డి



తెలంగాణవీణ,హైదరాబాద్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్ఐఎన్ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యుపీహెచ్ సి ) వారి ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని బోడుప్పల్ 5వ డివిజన్ మున్సిపల్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ప్రారంభించారు.మన పిల్లల నిండైనా జీవితానికి రెండు చుక్కలు.. 5 సం!! లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయిదాం.. పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం. ఈ కార్యక్రమంలో విజన్ మెడికల్ కాలేజీ బి ఫార్మ్ విద్యార్థులు పాల్గొని సేవలందించారు.

# "అనిమల్ పార్క్" మండి రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ...



తెలంగాణవీణ,హైదరాబాద్

సుచిత్రా చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన "అనిమల్ పార్క్" మండి రెస్టారెంట్ ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ వినూత్న భరితంగా సరికొత్త రీతిలో ఏర్పాటుచేసిన "అనిమల్ పార్క్" మండి రెస్టారెంట్ వినియోగదారులను ముఖ్యంగా చిన్నపిల్లలను విశేషంగా ఆకట్టుకుంతుందని, వినూత్న రీతిలో ఏర్పాటుచేసిన ఈ రెస్టారెంట్ సరికొత్త రుచులను అందిస్తూ మంచి పేరును గడించాలన్నారు.ఈ కార్యక్రమంలో 132 డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, సమ్మయ్య నేత, పలు డివిజన్ల అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరు పేలుళ్ల ఘటన నేపథ్యంలో.. మైదుకూరులో ఎన్ఐఏ సోదాలు..

తెలంగాణవీణ,ఏపీ బ్యూరో



**కడప జిల్లాలో హై అలర్ట్..**

టెర్రరిస్టు లింకులపై జిల్లాలో తీవ్ర కలకలం..

మైదుకూరు మండలం చెర్లోపల్లె వద్ద సలీం ఓ నివాసంలో తల దాచుకున్నట్లు సమాచారం..

పిఎఫ్ఐ సభ్యుడు సలీంను మైదుకూరు మండలం చెర్లోపల్లి వద్ద అదుపు లోకి తీసుకున్న ఎన్ఐఏ..

చెర్లోపల్లి జేసీబీ ఓనర్ కు ఆగంతకుడు ఫోన్ చేసి రెండు రోజులు ఉంచుకోమని కాల్..

చెర్లోపల్లి మస్జీద్ లో స్థావరం ఏర్పరచుకున్న పిఎఫ్ఐ నాయకుడు సలీమ్..

సలీం పై రెండు లక్షల రూపాయల రివార్డ్ ఉంది..



తెలంగాణవీణ,ఏలూరు

పెదవేగి మండలం రామసింగవరం పంచాయతీ దుర్గమ్మ కాలనీలో అంగన్వాడీ కేంద్రం వద్ద ఏ పి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రుషి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.


## ఎస్ ఎస్ సి యు 17వ వార్షికోత్సవము

తెలంగాణవీణ,ఏపీ బ్యూరో



పెదవేగి ఎస్ ఎం సి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం సాయంత్రం 17 వ నర్సరీ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎస్ ఎం సి స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ అవినాష్ రాజు చుక్కా ఆదివారం ఓ ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు చైర్మన్ అండ్ పౌండర్ రెవరెండ్ పాదర్ డొమినిక్ చుక్కా నేతృత్వం లో అత్యంత ఘనం గా నర్సరీ గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి ఎం జె ఎఫ్ లైన్ గట్టిం మాణిక్యాలరావు.గౌరవ అతిధి పి ఎం జె ఎఫ్ లైన్?దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజ్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ పాదర్ జీ మోజెస్. పెదవేగి మండల విద్యాశాఖాధికారి అరుణ్ కుమార్ ఎస్ ఎం సి పాఠశాల ల విద్యార్థులు? తల్లిదండ్రులు ? టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పెద్ద ఎత్తున పాల్గొంటారని అవినాష్ రాజు తెలిపారు.

## శీలం శ్రీనివాసరావుపై ఉప్పొంగిన అభిమానం



తెలంగాణ వీణ,భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో

డిపిఆర్ఓ శీలం శ్రీనివాసరావుపై అభిమాన ఉప్పొంగింది.. అధికారులు ఉద్యోగులు కళాకారులు కవులు మిత్రులు శ్రేయోభిలాషులు ప్రజలు చూపించిన అభిమానాన్ని చూసిన ఆయన మురిసిపోయాడు.. ఇంతటి అభిమానం తనపై చూపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతుడిగా ఉంటానని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి బదిలీపై భూపాలపల్లి జిల్లాకు వెళ్లిన డిపిఆర్ఓ శీలం శ్రీనివాసరావు పేర్కొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపల్ పరిధిలోని తాసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న అంబేద్కర్ భవన్ (శీలం సరస్వతి) ఆవరణలో ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం నుండి బదిలీపై భూపాలపల్లి జిల్లాకు వెళ్లిన డిపిఆర్ఓ శీలం శ్రీనివాసరావుకు ఆత్మీయ సన్మాన సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు కవులు కళాకారులు మిత్రులు శ్రేయోభిలాషులు అధికారులు ఉద్యోగులు వైద్యులు మీడియా మిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో డి పి ఆర్ ఓ హోదాలో ఇటు కలెక్టరేట్లో అటు ప్రజలకు అందించిన సేవలు ఎన్నటికీ మరువలేనివని కొనియాడారు. ఆయన తన హోదాను చూసి ఎప్పుడూ గర్వపడలేదని అందరితో మంచిగా ఉంటూ స్నేహంగా మెలుగుతూ తన పని తాను చేసుకుపోవడమే కాకుండా ఇతరులకు సహాయ సహకారాలు అందిస్తూ సేవలు అందించడం హర్షనీయమని పేర్కొన్నారు.

శీలం శ్రీనివాస్ చిన్నతనం నుండి కష్టపడి డిపిఆర్ఓ హోదాకు రావడం జరిగిందని ఆయన కష్టాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుంటే విజయాలు గ్యారంటీ అని అన్నారు.

కళాకారులకు కవులకు అండగా శీలం శ్రీనివాస్.. పౌర సంబంధాల సమాచార శాఖ అధికారిగా కొనసాగుతూ ఇటు కళాకారులకు అటు కవులకు ఎంతో అండగా ఉన్న వ్యక్తి శీలం శ్రీనివాసరావు అని పలువురు కవులు కళాకారులు పేర్కొన్నారు. డి పి ఆర్ ఓ శీలం శ్రీనివాస్ వల్లనే నేడు భద్రాద్రి జిల్లా కేంద్రంలో కళాకారులకు కవులకు మంచి గుర్తింపు లభించిందని అన్నారు. అలాంటి వ్యక్తి బదిలీపై భూపాల్ పల్లి వెళ్లినప్పటికీ ఆయన మరిన్ని పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. అక్కడ కూడా డిపిఆర్ఓ శీలం శ్రీనివాస్ మంచిగా సేవలందిస్తూ విజేతగా నిలబడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ ఉపాధ్యాయులు దస్తగిరి అధ్యక్షత వహించగా పలువురు అభిమానులు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జేబీ శౌరి, నాగ సీతారాములు, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ దూడల బుచ్చయ్య, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, సింగరేణి అధికారి శ్రీకాంత్, డాక్టర్ ఇరుకు బాబురావు, శరణ బోధి హాస్పిటల్ నిర్వాహకురాలు కొచ్చర్ల కమల రాణి, సిపిఐ నాయకురాలు రత్నకుమారి, సింధు తపస్వి, ఉపాధ్యాయులు రాజశేఖర్, సైదులు, మీడియా మిత్రులు, కళాకారులు, కవులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలోనే ఉంటాను

## - రెడ్డి అప్పలనాయుడు






తెలంగాణవీణ,ఏపీ బ్యూరో

ఏలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ నుండి సీటు ఆశించడం అనుకున్న రీతిలో అది రాకపోవడం కొంత ఆవేదనకు గురి చేసినప్పటికీ జనసేన పార్టీని వీడేది లేదని ఏలూరు జనసేన పార్టీ ఇన్చార్జి గానే కొనసాగుతానని కార్యకర్తల సమావేశంలో రెడ్డి అప్పలనాయుడు తెలియజేశారు.. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ తరఫు నుండి కచ్చితంగా మనకు ఉన్నత పదవులు వస్తాయని కార్యకర్తలకు రెడ్డి అప్పల నాయుడు భరోసాను ఇచ్చారు.. కొన్ని పార్టీలు జనసేన పార్టీ నాయకుల్ని తమ పార్టీలోకి ఆహ్వానించే ప్రయత్నాలు చేస్తున్నారు.. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ మనోధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని స్తబ్ధతగ నిలబడి జనసేన పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.. అలాగే ఏలూరు నియోజకవర్గంలో మనం కోల్పోయింది ఏమీలేదని కార్యకర్తలకు ధైర్యాన్ని ఇచ్చారు.. జనసేన పార్టీ అధిష్టానం నుంచి మరో రెండు రోజుల్లో పిలుపు వస్తుందని, అనంతరం మనం మన కార్యచరణను తెలియజేస్తామని కార్యకర్తలకు సూచించారు.. కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని ఎప్పుడూ అండగా ఉంటానని రెడ్డి అప్పలనాయుడు భరోసాని ఇచ్చారు..ఈ సందర్భంగా జనసేన పార్టీని వీడేది లేదని జనసేన పార్టీ ఇన్చార్జిగానే కొనసాగుతానని కార్యకర్తలకు తెలియజేశారు..కార్యకర్తల సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్,జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, రాష్ట్ర చేనేత కార్యదర్శి దోనేపూడి లోవరాజు,నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్ భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు హాజరయ్యారు..

## చెత్త డంపింగ్ యార్డుగా.. "పంచ తత్వ" పార్క్!

* చుట్టూ చెత్తాచెదారం
* మరమ్మతులకు గురైన వ్యాయామ పరికరాలు
* వాకింగ్ ట్రాక్ అపరిశుభ్రం
* పార్కులో అడుగుపెట్టని సందర్శకులు
* పట్టించుకోని మున్సిపల్ అధికారులు
* ప్రజలకు ఉపయోగం లేదు..20 లక్షల వృధా









తెలంగాణ వీణ,భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో

ప్రతిరోజు ఉద్యోగం చేసే పనులలో బిజీగా ఉండే వారికి సాయంత్రం సమయంలో సేద తీరేందుకు..వాకింగ్ కార్యక్రమాలు చేసుకునేందుకుగాను.. గత ప్రభుత్వం పచ్చదనం పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసింది.. పట్టణంలో అక్కడక్కడ లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన పార్కులు.. ఆహ్లాదం అందించాల్సింది పోయి అసౌకర్యాలు కలిగిస్తున్న దారుణ పరిస్థితి నెలకొనడం పట్ల చర్చనీయాంశంగా మారింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపల్ పరిధిలోని రైటర్ బస్తి కిన్నెరసాని మూడో జోన్ వాటర్ ట్యాంక్ పక్కన ఏర్పాటు చేసిన "పంచ తత్వ" పార్క్ అధ్వానంగా వారి చెత్త డంపింగ్ యార్డుగా తలపిస్తుంది. పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఈ పార్కు నిర్మాణం జరిగింది. నిర్మాణానికి 20 లక్షల రూపాయలు కేటాయించారు. ఆ నిధులతో పార్కులో చిన్నపిల్లలు ఆడుకునేందుకు వివిధ రకాల పరికరాలతో పాటు వ్యాయామం సంబంధించిన పరికరాలు సైతం ఏర్పాటు చేశారు. అన్ని హంగులతో ముస్తాబైన "పంచ తత్వ" పార్కును 28-8-2021న అప్పటి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించడం జరిగింది. కొన్ని నెలలకే పార్కు అస్తవ్యస్తంగా మారడంతో పాటు వ్యాయామ పరికరాలు మరమ్మత్తులకు గురయ్యాయి. వీటిని రిపేరు చేయించడంలో మున్సిపాలిటీ వారికి చిత్తశుద్ధి లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాకింగ్ ట్రాక్ అస్తవ్యస్తంగా మారింది. ఆవరణలో చెత్త కుప్పలు అపరిశుభ్రం అసౌకర్యం వల్ల సందర్శకులు పార్కులోకి వెళ్లలేని పరిస్థితి వస్తుంది. 20 లక్షలతో ఏర్పాటుచేసిన పంచతంత్ర పార్క్ ప్రజలకు ఉపయోగం లేదని నిధులు వృధా అయ్యాయని ప్రజలు ఆవేదన వెళ్లబుచ్చుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి అద్వానంగా ఉన్న పార్కును సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు

## సచివాలయాన్ని తాకట్టు పెట్టి అప్పు తేవడమేంటి ? – చంద్రబాబు ట్వీట్




తెలంగాణవీణ,ఏపీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టి అప్పు తేవడమేంటని టీడీపీ అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి ఇది అవమానకరం, బాధాకరమని అన్నారు. జగన్ తాకట్టు పెట్టింది కేవలం భవనాలను మాత్రమే కాదని, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. విధ్వంస పాలనలో ప్రజలు ఏం కోల్పోతున్నారో ఆలోచించాలని సూచించారు. ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థకు గుండెకాయలాంటి రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టి అప్పు తేవడమేంటని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. ఆంధ్ర రాష్ట్రానికి ఎంత అవమానకరం, ఎంత బాధాకరం, ఎంత సిగ్గు చేటు జగన్ రెడ్డీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి కూర్చునే భవనాన్ని, ఒక రాష్ట్ర పాలనా కేంద్రాన్ని రూ. 370 కోట్లకు తాకట్టు పెట్టడం అంటే ఏంటో ఈ సీఎంకి తెలుసా అని నిలదీశారు. జగన్ తాకట్టు పెట్టింది కేవలం భవనాలను కాదని తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి సమున్నతమైన ఆంధ్ర ప్రదేశ్ బ్రాండ్‌ని నాశనం చేశాడని విమర్శించారు. అసమర్థ, అహంకార, విధ్వంస పాలనలో ప్రజలు ఏం కోల్పోతున్నారో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

# నేటి ప్రజావాణి రద్దు

## - కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



తెలంగాణ వీణ,భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో

ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టుచున్నందున రెవిన్యూ అధికారులు ఈ కార్యక్రమంలో నిమగ్నమైన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ డి ఓ సి కార్యాలయంలో సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలిక రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు.

# మళ్లీ పెరిగిన గ్యాస్ సిలిండర్ ధర..



తెలంగాణవీణ, జనరల్

దేశంలోని గ్యాస్ వినియోగదారులకు చమురు మార్కెటింగ్ కంపెనీలు షాక్ ఇచ్చాయి. మార్చి నెల ప్రారంభంతోనే గ్యాస్ సిలిండర్ ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. 19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండరుపైన 25 రూపాయల 50 పైసలు పెంచుతున్నట్లు ప్రకటించాయి. ఈ కొత్త గ్యాస్ సిలిండర్ రేట్లు మార్చి 01 నుంచి అమల్లోకి వస్తాయని సదరు చమురు మార్కెటింగ్ కంపెనీలు తెలిపాయి. ధరల పెరుగుదల అనంతరం ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో కమర్షియల్ సిలిండర్ ధర రూ. 1795 గా ఉంది. కోల్ కత్తాలో 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధర రూ. 2071.50 గాను, ముంబై లో రూ. 1749, బెంగళూరులో రూ. 1875లు , చెన్నైలో రూ. 1960.50 లుగా ఉంది. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, హైదరాబాద్ లో 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధర రూ. 2027లు, విజయవాడలో 19 రూ. 1959లు గా ఉంది.

# మెంతులు అతిగా తీసుకుంటే దుష్ప్రభావాలు తప్పవు..!

తెలంగాణవీణ, జనరల్



మనం నిత్యం వంటల్లో ఉపయోగించే వాటిలో మెంతులు ప్రధానమైనవి. దాదాపు అన్ని వంటకాల్లో మెంతులను ఉపయోగిస్తారు. మెంతుల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అలాంటివి మరి. అందుకే మెంతులను ఆహారంలో భాగం చేసుకోవాలని నిపుణులు సైతం చెబుతుంటారు. అయితే ఆరోగ్యానికి మంచిది కదా అని ఎక్కువ తీసుకుంటే మాత్రం మంచిది కాదని చెబుతున్నారు. ఇంతకీ మెంతులు ఎక్కువగా తీసుకుంటే ఎలాంటి దుష్ప్రభావాలు ఉంటాయో ఇప్పుడు చూద్దాం..

★ మెంతులను నీటిలో కలుపుకొని తాగడం వల్ల డయాబెటిక్ బాధితులకు మేలు జరుగుతుందని చెబుతుంటారు. అయితే మంచిది కదదా అని ఎక్కువగా తీసుకుంటే మాత్రం ఏమాత్రం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. మెంతులు నీటిని మోతాదుకు మించి తీసుకుంటే చక్కెర స్థాయి గణనీయంగా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తు ఆరోగ్యాన్ని క్షీణింపజేస్తుందని చెబుతున్నారు.

★ మెంతిలో ఎక్కువగా సోడియం తక్కువగా ఉంటుంది. దీనివల్ల రక్తపోటు తగ్గే అంకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. తక్కువ రక్తపోటుతో బాధపడేవారు వీలైనంత వరకు మెంతులకు దూరంగా ఉండాలని చెబుతున్నారు.

★ శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడేవారు మెంతి నీరు, మెంతులను తక్కువ తీసుకుంటే మేలని నిపుణులు సూచిస్తున్నారు. మెంతులు వేడి స్వభావాన్ని కలిగి ఉండటం వల్ల శ్వాసకోశ సమస్యలను కలిగిస్తుంది.

★ గర్భిణీలు మెంతులకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. మెంతులు వేడి స్వభావాన్ని కలిగి ఉన్న కారణంగా.. రక్తస్రావం అయ్యే అవకాశాలు ఉంటాయని అంటున్నారు. పాలిచ్చే తల్లులు కూడా మెంతులకు దూరంగా ఉండాలని, ఇది కడుపు నొప్పికి కారణమవుతుందని హెచ్చరిస్తున్నారు.

★ మెంతులు అధికంగా తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి. దీని కారణంగా, గ్యాస్, అజీర్ణం ఎదుర్కోవలసి ఉంటుంది. మలబద్ధకం సమస్య కూడా రావొచ్చు. కాబట్టి కడుపు సమస్యలు ఉన్నవారు మెంతికూర తినకూడదని చెబుతున్నారు.

# మహిళల పేరు మీద ఇల్లు కొంటే
# రూ.6 లక్షలు ఆదా..



తెలంగాణవీణ, జనరల్

రియల్ ఎస్టేట్‌లో మహిళల పెట్టుబడిని ప్రోత్సహించడానికి, అనేక బ్యాంకులు. NBFCలు మహిళలకు తక్కువ వడ్డీ రేట్లతో హోమ్ లోన్స్ ను ఇస్తాయి. మహిళలు సాధారణంగా పురుషులతో పోలిస్తే వడ్డీ రేటుపై 5 నుండి 10 బేసిస్ పాయింట్లు (0.05 నుండి 0.10%) తగ్గింపు పొందుతారు. ఇది బ్యాంకుల వారీగా మారుతుంది. క్రెడిట్ స్కోర్‌పైనా ఆధారపడి ఉంటుంది. అయితే చిన్న తగ్గింపు కూడా దీర్ఘకాలికంగా పెద్ద మొత్తంలో వడ్డీని ఆదా చేస్తుందని మర్చిపోకూడదు. సిద్ధార్థ్ తన పేరు మీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి లోన్ తీసుకుంటే, దానికి ప్రారంభ వడ్డీ రేటు 9.15%. కానీ SBI.. మహిళలకు 0.05 శాతం మినహాయింపు ఇస్తుంది. మహిళలకు వడ్డీ రేట్లు 9.10 శాతం నుండి ప్రారంభమవుతాయి. అదేవిధంగా సెంట్రల్ బ్యాంక్ గృహ లక్ష్మి పథకంలో మహిళలకు గృహ రుణ వడ్డీ రేటు 8.35% నుండి 9.25%. ఇతరులకు 8.5% నుండి 9.5% వరకు ఉంటుంది. ఉదాహరణకు, సిద్ధార్థ్ సెంట్రల్ బ్యాంక్ నుండి తన పేరు మీద 1 కోటి రూపాయల రుణం తీసుకుంటే, అతని EMI 93,213 రూపాయలు అవుతుంది. అతను 20 సంవత్సరాలలో 1.23 కోట్ల రూపాయల వడ్డీని చెల్లించాలి.అతను తన భార్య పేరు మీద రుణం తీసుకుంటే, వడ్డీ రేటు 9.10%కి పడిపోతుంది, అతని EMI 91,587 రూపాయలు. అతను 1.19 కోట్ల వడ్డీని చెల్లిస్తాడు. అతను EMIలో నెలకు దాదాపు 2,000 రూపాయలు ఆదా చేయగలడు. అతను 20 సంవత్సరాలలో దాదాపు 4 లక్షల రూపాయల వడ్డీని కూడా సేవ్ చేస్తాడు.గృహ రుణం తీసుకునే ముందు, మహిళ పేరు మీద ఉన్న రుణాలపై వడ్డీ రేటు తగ్గింపు గురించి బ్యాంక్‌ని అడగండి. మహిళ కూడా సంయుక్తంగా రుణాన్ని తీసుకుంటే.. బ్యాంకులు కూడా తగ్గింపు ఇస్తాయి. మీ భార్య సహ-రుణగ్రహీతగా ఉండటం వల్ల కలిగే మరో ప్రయోజనం ఏమిటంటే మీ ఆదాయాలను కలపడం వలన మీ లోన్ అర్హత పెరుగుతుంది, మీ కలల ఇంటి కోసం మరింత రుణం తీసుకునేందుకు మీకు అవకాశం ఉంటుంది.ఇల్లు కొనుగోలు చేయడంతో ముడిపడి ఉన్న ఒక ముఖ్యమైన ఖర్చు.. స్టాంప్ డ్యూటీ. మీరు ఆస్తిని కొనుగోలు చేసినప్పుడు దీనిని చెల్లించాలి.అనేక రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు తమ పేరుతో ఇల్లు కొనుగోలు చేస్తే.. వారికి స్టాంప్ డ్యూటీ రాయితీని ఇస్తాయి. వారు ఆస్తికి ఉమ్మడి యజమానులుగా ఉన్నప్పుడూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరు. ఉదాహరణకి: ఢిల్లీలో, ఇంటి కొనుగోలుదారులకు మహిళలయితే ఆస్తి విలువలో వారికి స్టాంప్ డ్యూటీ 4%, పురుషులకు6%. అదేవిధంగా, హర్యానాలో, పురుషులకు స్టాంప్ డ్యూటీ 7%, మహిళలకు 5%. సిద్ధార్థ్ ఢిల్లీలో రూ.1 కోటి విలువైన ఆస్తిని కొనుగోలు చేస్తున్నాడనుకుందాం. పురుషుడిగా అతను రూ. 6 లక్షల స్టాంప్ డ్యూటీని చెల్లించాలి. అయితే, అతను తన భార్య పేరు మీద ఆస్తిని కొనుగోలు చేస్తే, అతను స్టాంప్ డ్యూటీగా కేవలం 4 లక్షల రూపాయలు మాత్రమే చెల్లించాలి. అతను రూ.2 లక్షల రూపాయలను ఆదా చేసుకోవచ్చు. నిజంగా ఇది చాలా పెద్ద మొత్తం. గృహ రుణం మీ స్వంత ఇంటి కలను సాకారం చేయడంలో సహాయపడటమే కాకుండా మీరు పన్నులను కూడా ఆదా చేస్తుంది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80C ప్రకారం, మీరు గృహ రుణం ప్రిన్సిపుల్ రీపేమెంట్ పై రూ.1.5 లక్షల రూపాయల వరకు తగ్గింపును పొందవచ్చు. అదనంగా, సెక్షన్ 24(బి) ప్రకారం హోమ్ లోన్ వడ్డీ చెల్లింపులపై రూ.2 లక్షల వరకు తగ్గింపు ఉంది.ఈ మొత్తాలు మీ ఆదాయం నుండి కట్ అవుతాయి. దీనివల్ల మీరు చెల్లించాల్సిన ఆదాయపన్ను తగ్గుతుంది. మహిళలను ఇంటి యాజమానులుగా చేయడానికి, భారత ప్రభుత్వం వివిధ పథకాలను ప్రకటించింది. వీటి ద్వారా మహిళలు వడ్డీ రాయితీలను కూడా పొందుతారు.వీటిలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ ఒకటి. CLSS అనే పేరుతో పిలిచే.. క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ స్కీమ్ ఆప్షన్ దీనికి ఉంది. ఈ పథకం కింద, ఆర్థికంగా బలహీన వర్గాలు, తక్కువ ఆదాయ వర్గాలు (LIG), మధ్య ఆదాయ వర్గాలు (MIG) సబ్సిడీలు పొందుతారు. ఇల్లు కొనడానికి లేదా నిర్మించడానికి రుణం తీసుకునే అలాంటి వ్యక్తులు 2.67 లక్షల రూపాయల వరకు వడ్డీ రాయితీని పొందవచ్చు. మగవారితో పోలిస్తే.. మహిళలకు కలిగే రెండు అదనపు ప్రయోజనాలు ఏమిటంటే.. వడ్డీ రేట్లు, స్టాంప్ డ్యూటీ రాయితీలు. హోమ్ లోన్ అసలు, వడ్డీపై పన్ను మినహాయింపులు.. వడ్డీ రాయితీలు వంటి ప్రయోజనాలు.. మగవారు, మహిళలు.. ఇద్దరికీ అందుబాటులో ఉంటాయి.సిద్ధార్థ్ తన భార్య పేరు మీద ఇల్లు కొంటే, అతను దాదాపు రూ.6 లక్షల రూపాయలు సేవ్ చేయవచ్చు. సిద్ధార్థ్ లాగా, మీరు కూడా మీ భార్య లేదా తల్లి పేరు మీద ఇల్లు కొనడం ద్వారా డబ్బును ఆదా చేసుకోవచ్చు. మహిళా దినోత్సవం వంటి సందర్భాలలో బ్యాంకులు, బిల్డర్లు మహిళల కోసం ప్రత్యేక డీల్స్ ను కూడా అందిస్తాయి. మీరు ఈ ఆఫర్‌ల గురించి కూడా తెలుసుకోవాలి.

# "కల్కి 2898ఎడి" ట్రైలర్ లాంచ్ అప్పుడేనా?

తెలంగాణవీణ, సినిమా




పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ భారీ చిత్రాల్లో దర్శకుడు నాగ్ అశ్విన్ తో చేస్తున్న మాసివ్ వరల్డ్ ప్రాజెక్ట్ "కల్కి 2898ఎడి" కూడా ఒకటి. మరి ఈ సినిమాపై అంతకంతకూ అంచనాలు పెరిగుతూ ఉండగా మేకర్స్ కూడా ఈ సినిమా రిలీజ్ దగరకి వస్తుండడంతో అన్ని పనులు శరవేగంగా కంప్లీట్ చేస్తున్నారు. అయితే ఇప్పటికే సినిమా నుంచి టీజర్ వచ్చి అందరినీ ఆశ్చర్యపరచగా ఇప్పుడు సినిమా అవైటెడ్ ట్రైలర్ కట్ కి సంబంధించి సాలిడ్ బజ్ వినిపిస్తోంది.దీని ప్రకారం ఈ చిత్రం ట్రైలర్ ఈ ఏప్రిల్ మొదటి వారంలో వచ్చే ఛాన్స్ ఉందని వినిపిస్తోంది. మరి దీనిపై అఫీషియల్ క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రంలో కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్, దీపికా పదుకోన్ దిశా పటాని తదితరులు నటిస్తుండగా సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు అలాగే వైజయంతి మూవీస్ వారు నిర్మాణం వహిస్తున్న ఈ చిత్రం ఈ మే 9న గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది.

# ఎన్టీఆర్, నీల్ ప్రాజెక్ట్ పై లేటెస్ట్ బజ్!

తెలంగాణవీణ, సినిమా




మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివతో ఇప్పుడు భారీ సినిమా "దేవర" సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రం తర్వాత ఎన్టీఆర్ సెన్సేషనల్ మాస్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తో ఓ బిగ్గెస్ట్ సినిమా చేయనున్నాడు. ఇది ఎన్టీఆర్ కెరీర్ లో 31వ సినిమాగా తెరకెక్కనుండగా నెక్స్ట్ లెవెల్ హైప్ అయితే దీనిపై ఉంది.ఇక నిన్న కూడా ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ లు కలిసి కనిపించడంతో వీరి సినిమా పట్ల మరోసారి ఆసక్తి రేగగా ఇప్పుడు ఈ సినిమాపై లేటెస్ట్ బజ్ అయితే తెలుస్తోంది. దీని ప్రకారం అతి త్వరలోనే ఈ మాసివ్ కాంబినేషన్ పై సాలిడ్ అప్డేట్ రానుంది అని తెలుస్తోంది. అంతే కాకుండా నీల్ ఈ సినిమా స్క్రిప్ట్ పనులు కూడా మొత్తం పూర్తి చేసేసాడని కూడా తెలుస్తుంది. మరి ఆ అప్డేట్ ఎప్పుడు వస్తుందో చూడాలి. ఇక ఈ భారీ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# 'రామాయణ' ప్రకటనకు ముహూర్తం ఫిక్స్..

తెలంగాణవీణ, సినిమా



దేశవ్యాప్తంగా సినీ ప్రియులకు ఆసక్తిని రేకెత్తిస్తోన్న సినిమా 'రామాయణ'. హిందీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించనున్న ఈ మూవీ గురించి నిత్యం ఏదోక వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. భారతీయ ఇతిహాసం ఆధారంగా ఈ సినిమాను దర్శకుడు నితీష్ తివారీ మొత్తం మూడు భాగాలుగా తెరకెక్కించనున్నారట. ఇందులో రాముడి పాత్రలో బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్, సీత పాత్రలో న్యాచురల్ స్టార్ సాయి పల్లవి, రావణుడిగా కేజీఎఫ్ స్టార్ యశ్ నటించనున్నారని ముందు నుంచి టాక్ వినిపిస్తుంది. అలాగే ఈ సినిమాలో హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్ కనిపించనున్నట్లు ప్రచారం నడిచింది. అయితే ఈ ప్రాజెక్ట్ గురించి రోజుకో న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తున్నా..ఇప్పటివరకు ఈ సినిమా గురించి ఎలాంటి అఫీషియల్ ప్రకటన రాలేదు. భారతీయ సినీ పరిశ్రమలో ఈ ఇతిహాస గాథను వెండితెరపై అద్భుతంగా చూపిందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే నటీనటులందరి లుక్ టెస్ట్ , వాయిస్ టెస్ట్ తదితర కార్యక్రమాలు పూర్తయ్యాయని అంటున్నారు. ఇక ఇప్పుడు ఈ సినిమా ప్రకటన.. ముహుర్తానికి డేట్ ఫిక్స్ అయ్యిందని తెలుస్తోంది.



# స్టైలిష్ లుక్ లో అదరహో అనిపిస్తున్న కియారా,,

తెలంగాణవీణ, సినిమా

బాలివుడ్ స్టార్ హీరోయిన్ కియారా అద్వాని అటు హిందీ, ఇటు తెలుగు చిత్రాలతో బిజీగా ఉంది.. ఇటీవల తాను ప్రేమించిన సిద్ధార్థ్ మల్హోత్రా ను పెళ్లి చేసుకుంది.. పెళ్లి తర్వాత ఈ బ్యూటీ అస్సలు ఖాళీ లేదని చెప్పాలి.. వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ బిజీగా గడుపుతుంది.. ఇక సోషల్ మీడియాలో కూడా అభిమానులను పలకరిస్తూ వస్తుంది.. తన పర్సనల్ విషయాలు లేటెస్ట్ ఫొటోలతో పాటు సినిమా విషయాలను షేర్ చేస్తుంది.. తాజాగా స్కిన్ టైట్ డ్రెస్సులో అదిరిపోయే స్టిల్స్ ను షేర్ చేసింది.. ఆ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాను ఊపేస్తున్నాయి..



# వైఫల్యాకు కేరాఫ్ అడ్రస్‌గా కోహ్లీ ఫ్రెండ్..

తెలంగాణవీణ, క్రీడలు

మార్చి 7 నుంచి ధర్మశాలలో భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదో, చివరి టెస్టు జరగనుంది. విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ కూడా ఈ టెస్టులో ఆడడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్లేయింగ్ 11ని ఎంచుకోవడం రోహిత్ శర్మకు సవాలుగా ఉంటుంది. ముఖ్యంగా విరాట్ కోహ్లీ స్థానంలో జట్టులోకి వచ్చిన రజత్ పాటిదార్ ఆడిన మూడు టెస్టుల్లోనూ ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో పాటిదార్‌కు ధర్మశాలలో మరో అవకాశం వస్తుందా? లేదా? అనేది పెద్ద ప్రశ్నగా మారింది. ఈ ప్రశ్న టీమ్ మేనేజ్‌మెంట్, కెప్టెన్‌కు తలనొప్పిలా మారింది.ప్రస్తుతం ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో రజత్ పాటిదార్ విఫలమయ్యాడు. ఇదిలావుండగా, ధర్మశాల టెస్టులో టీమ్ మేనేజ్‌మెంట్ అతనికి అవకాశం ఇవ్వవచ్చు అని వార్తలు వస్తున్నాయి. మీడియా కథనాల ప్రకారం, రోహిత్ శర్మ, టీమ్ మేనేజ్‌మెంట్ చివరి టెస్టులో రజత్ పాటీదార్‌కు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. అంటే దేవదత్ పడిక్కల్ తన టెస్టు అరంగేట్రం కోసం మరికొంత కాలం వేచి ఉండాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో రజత్ పాటిదార్ ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో అతను 32, 9, 5, 0, 17, 0 పరుగులు చేశాడు. రాంచీ టెస్టులో రజత్ విఫలమైనప్పటి నుంచి జట్టులో స్థానంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే, ఇక్కడ పాటిదార్‌కు కలిసొచ్చే అంశం ఏంటంటే.. ఈ మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా భారత్ సిరీస్‌లో 3-1తో తిరుగులేని ఆధిక్యంలో సాధించడమే. దీంతో పాటిదార్ విఫలం పెద్దగా చర్చల్లోకి రాలేదు.



## ఎన్నికల్లో పోటీపై యువరాజ్ క్లారిటీ




తెలంగాణవీణ, క్రీడలు

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తాను పోటీ చేయనున్నట్టు మీడియాలో వచ్చిన వార్తలను భారత స్టార్ క్రికెటర్ యువరాజ్ సింగ్ ఖండించారు. పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ నియోజకవర్గం నుండి బీజేపీ తరపున పోటీదారుగా యువరాజ్ పేరు ఉన్నట్టు ఇటీవల వార్తలు వ్యాపించారు. అయితే రెండుసార్లు ప్రపంచ కప్ విజేత అయిన యువరాజ్.. ఈ వార్తలను ఖండించారు. యువరాజ్ తన యువికెన్ ఫౌండేషన్ ద్వారా సేవలు కొనసాగిస్తానని చెప్పాడు."మీడియా నివేదికలకు విరుద్ధంగా, నేను గురుదాస్‌పూర్ నుండి ఎన్నికల్లో పోటీ చేయడం లేదు" అని యువరాజ్ తన X పోస్ట్‌లో రాశాడు. రాజకీయాల కన్నా ప్రజలకు సాయం చేయడమే తనకు ఇష్టం అని, 'యువీకెన్' ఫౌండేషన్ ద్వారా.. తన దాతృత్వ ప్రయత్నాలను కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నట్టు పునరుద్ఘటించాడు.భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్, తన తల్లి షబ్నమ్ సింగ్‌తో కలిసి ఇటీవలే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. అప్పటి నుంచి ఆయన రాజకీయ ప్రవేశంపై విపరీతంగా చర్చలు జరిగాయి. గురుదాస్‌పూర్ నుంచి ఆయన పోటీ చేస్తారనే ఊహాగానాలు జోరుగా సాగాయి.

## మహిళల విజయానికి విలువ ఇంతేనా

### సానియా మీర్జా పోస్ట్ వైరల్

తెలంగాణవీణ, క్రీడలు



మహిళలపై వివక్ష ఇంకా కొనసాగడం విచారకరమని మాజీ టెన్నిస్ ప్లేయర్ సానియా మీర్జా పేర్కొన్నారు. ఓ మహిళ సాధించిన విజయానికి ఎలా విలువ కడుతున్నామని ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందంటూ ట్వీట్ చేశారు. తాజాగా ఓ కంపెనీ చేసిన యాడ్ వీడియోను ట్వీట్ చేస్తూ.. స్త్రీ, పురుష వివక్ష చూపొద్దంటూ నెటిజన్లకు విజ్ఞప్తి చేశారు. అర్బన్ క్లాన్ కంపెనీ యాడ్ ను పోస్ట్ చేస్తూ సుదీర్ఘ వ్యాఖ్యానం చేశారు.సంకుచిత ఆలోచన పేరుతో రూపొందించిన ఈ వీడియోకు సానియా స్పందిస్తూ ఉద్విగ్నభరిత పోస్ట్ చేశారు. 2005లో డబ్ల్యూటీఏ టైటిల్ గెలిచి.. ఆ ఘనత సాధించిన తొలి భారత మహిళగా నిలిచానని. అది గొప్పదే కదా..?డబుల్స్‌లో ప్రపంచ నంబర్ వన్‌గా ఉన్నప్పుడు.. తాను ఎప్పుడు స్థిరపడతానా అని ప్రజలు ఆసక్తిగా చూశారు. ఆరు గ్రాండ్‌స్లామ్‌లు గెలవడం ఈ సమాజానికి సరిపోలేదని సానియా అన్నారు. ఓ మహిళ విజయం సాధించినప్పుడు నైపుణ్యాలు, శ్రమకు బదులుగా అసమానతలు, ఆమె ఆహార్యం గురించే ఎందుకు చర్చిస్తారనేది ఇప్పటికీ అర్థం కాదని సానియా భావోద్వేగానికి గురయ్యారు. ఓ మహిళ సాధించిన విజయానికి మనం ఎలాంటి విలువ ఇస్తున్నామనే దానిపై ఆత్మపరిశీలన చేసుకోవాలని.. కానీ అది ఎప్పటికి జరుగుతుందో చూడాలని సానియా సూచించారు.సానియా మీర్జా ఈ వీడియో ట్వీట్ చేసి తన స్వంత విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు. 'నా కెరీర్‌లో ఎంతోమంది మద్దతు ఇచ్చారు. కానీ, ఓ మహిళ విజయం సాధించినప్పుడు ఆమె కష్టాన్ని, నైపుణ్యాన్ని చూడాల్సింది పోయి ఆమె ఆహార్యం, అసమానతల గురించి ఎందుకు చర్చిస్తారనేది నాకు ఇప్పటికీ అర్థం కాదు. 2005లో డబ్ల్యూటీఏ టైటిల్ గెలిచిన తొలి భారత మహిళగా నిలిచాను. డబుల్స్‌లో ప్రపంచ నంబర్ వన్‌గా ఉన్నప్పుడు.. నేను ఎప్పుడు స్థిరపడతానా అని ప్రజలు ఆసక్తిగా చూశారు. ఆరు గ్రాండ్‌స్లామ్‌లు గెలవడం ఈ సమాజానికి సరిపోలేదు. ఈ యాడ్ చూశాక నన్ను ఎన్నో ఆలోచనలు చుట్టుముట్టాయి. ఓ మహిళ సాధించిన విజయానికి మనం ఎలాంటి విలువ ఇస్తున్నామనే దానిపై ఆత్మపరిశీలన చేసుకోవాలి. కానీ, అది ఎప్పటికి జరిగేనో..!'' అని సానియా తన పోస్టులో పేర్కొన్నారు.